# వాహనదారులు నిబంధనలు పాటించాలి : జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03 (ప్రభాతవార్త):** వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశానుసారం పోలీసులు వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నెంబరు ప్లేటలేని వాహనాలతో పాటు ట్యాంపరింగ్ చేసి సీసీ కెమెరాల నుంచి సైతం తప్పించుకొని తిప్పుతున్న వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిని, ట్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా చాలా మంది వాహనాలు నడుపుతున్నారని, డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఫ్యాన్సీ నెంబర్లకు సంబంధిత వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పుడు నెంబర్లతోనూ కొన్ని వాహనాలు తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వాహనాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 370 వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.



స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జాతీయ రహదారుల పూర్తికి చర్యలు..

**విసిలో కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల కింద జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టుల భూసేకరణ, ఇతర పనుల పూర్తి విషయంలో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ జి. రవినాయక్ కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల సంస్థ కేంద్ర కేబినెట్ సెక్రెటరీకి వివరించారు. జాతీయ రహదారుల వివిధ కేంద్ర ప్రాజెక్టుల విషయమై బుధవారం ఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ కేంద్ర క్యాబినెట్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రహదారుల సంస్థ రాష్ట్రస్థాయి అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రోడ్లు,భవనాలశాఖ ద్వారా మంజూరైన పనులు, రైల్వే ప్రాజెక్టుల కింద భూసేకరణ తదితర అంశాలపై ఆయన సమీక్షించగా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల కింద, జాతీయ రహదారుల కింద మంజూరైన పనులు భూసేకరణపై ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. జాతీయ రహదారుల సంస్థ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటి ఇంజనీరు రమేష్‌బాబు, జి సెక్షన్ తహసిల్దార్ సువర్ణ,సలాం తదితరులు ఈవిడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



విసిలో పాల్గొన్న కలెక్టర్ రవినాయక్ తదితరులు

## దరఖాస్తులకు డబ్బులు చెల్లించొద్దు..
## ఫారాలు ఉచితంగానే అందజేత..

**లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ గ్యారంటీల కింద ప్రజాపాలన కార్యక్రమం లో లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్‌పల్లి 10 వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభకు హాజరై తనిఖీ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలనబృందాలు నిర్వహిస్తున్న కౌంటర్లు, ఆయా పథకాల కింద వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. అప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించడమే కాకుండా, కౌంటర్లు అన్నింటిని తిరిగి పరిశీలించారు. దరఖాస్తుదారులు ప్రభుత్వం జారీచేసిన దరఖాస్తు ఫారాలలో సమర్పించాలని, ఇందుకు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని ఉచితంగానే దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా పథకాల కింద లబ్ది పొందగోరు వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి జ్యోష్ణదేవి తదితరులు ఉన్నారు.



దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

## పలు గ్రామాలలో ప్రజాపాలనలో
## పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ

**కెటిదొడ్డి, జనవరి 03 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని పాగుంట, చింతలకుంట గ్రామాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంఛార్జి సరితమ్మ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వైద్యసాయం గ్యారంటీలను అమలు చేశామని, మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని సరితమ్మ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాగుంట నాయకులు సోమశేఖర్‌రెడ్డి, గోవింద్, మహేష్, వెంకట్వేర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చింతలకుంట నాయకులు డి.కె.భీమన్న, జనార్ధన్, జంబయ్య, వీరన్న, సోమేష్, గోవింద్ ఉన్నారు.



ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

## 6 గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ ..

**కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**మల్దకల్,జనవరి3,ప్రభాతవార్త:** అమరవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తు కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆకస్మికంగా సందర్శించారు. దరఖాస్తు దారులకు సంబంధించి కౌంటర్‌లలో ప్రజలకు అధికారులు ఏవిధంగా స్పందిస్తున్నారనే విషయాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మల్దకల్ ఎమ్మార్వో హరికృష్ణ, ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో అధికారులు ప్రజలకు స్పందించాలని అన్నారు. అధికారులు దరఖాస్తు ఫారాలను పూర్తిగా క్షున్నంగా పరిశీలించి ప్రజలకు అన్ని విధాల సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్వార్వో హరికృష్ణ తో పాటుగా డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, గిర్దావార్ నాగిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కె.టి.ఆర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన
## లోకసభ నియోజకవర్గ పార్లమెంటరీ రివ్యూ...

**పాల్గొన్నమాజీ మంత్రి వర్యులు నిరంజన్ రెడ్డి,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి**

**వనపర్తి టౌన్,జనవరి 3,ప్రభాతవార్త :** తెలంగాణ భవన్ నందు లోకసభ నియో జకవర్గాల సమీక్ష సమావేశం మొదట అది లాబాద్ గూర్చి జరిగింది.ఈ సమావేశంలో కె.టి.ఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు బి.ఆర్.యస్ శ్రేణులను సిద్దం చేయాలి అని అన్నారు. కాంగ్రెస్ బి.ఆర్.యస్ పైన దుష్ప్రచారం,సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిం దని అన్నారు.అయినా ప్రజలు కేవలం 1.7 శాతం ఓట్లతో వారికి అధికారం ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా 39 సీట్లతో కె.సి.ఆర్ ని నిలబెట్టారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాలయాపన చేస్తూ తడబడుతుంది అని అన్నారు.గతములో మనం చేసిన అభివృద్ధి వివరించి ప్రజలను మెప్పించి రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో మెజారిటీ సీట్లు సాధించాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి,పలు సూచనలు సలహాలతో నాయకులలో ఉత్సాహం నింపారు.




# మధ్యాహ్న భోజనం ప్రారంభం..!

- -5 కళాశాలలు..1300మంది విద్యార్థులు..
- - ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తన సొంత నిధులతో శ్రీకారం..
- - నియోజకవర్గంలోని ఇంటర్ ప్రభుత్వ కాలేజీల్లో అమలు..
- - హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,తల్లిదండ్రులు



జడ్చర్లలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు ముఖ్యంగా పేదలు కావడం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు దృష్ట్యా మధ్యాహ్నం భోజనం తెచ్చుకోకపోవడాన్ని గమనించి తన సొంత నిధులతో భోజనం అందించేందుకు శ్రీకారం చుట్టారు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి. మధ్యాహ్నం భోజనం కళాశాలలోనే ఏర్పాటు చేస్తే విద్యార్థులు మరింత శ్రద్ధతో చదువుకునే అవకాశం ఉంటుందని గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తనదైన శైలిలో గొప్ప నిర్ణయాలు తీసుకుంటుండడంతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎస్కార్ విషయంలోనూ, పార్టీలో చేరికల విషయంలోనూ, ఆడంబరాల విషయంలోనూ, ఇసుక అక్రమార్కుల విషయంలోనూ తన నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారు.

**జడ్చర్ల నియోజకవర్గంలో..** జడ్చర్ల నియోజకవర్గంలోని అయిదు కళాశాలల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మధ్యాహ్న భోజనం బుధవారం ప్రారంభించారు.జడ్చర్లలోని ప్రభుత్వ కోఎడ్యుకేషన్ కళాశాల,ప్రభుత్వ బాలికల కళాశాలతోపాటు,ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలానగర్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్మన్‌గండ్ల (నవాబుపేట)లోని 1,350మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్రారంభించారు. ఈమేరకు అధికారులు,నాయకులు,కార్యకర్తలనడుమ సావిత్రి బాయి పూలేజయంతి సందర్భంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో బడుగు బలహీన విద్యార్థులకు నిరంతరంగా మధ్యాహ్నం భోజనం అందనున్నది.ఈసందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితోనే కలిసి భోజనం చేశారు.బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి అన్ని విధాలా కృషిచేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలే..**

తాను డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు.నవాబుపేట, జడ్చర్ల, మిడ్జిల్ మండల కేంద్రాల్లోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాక అనంతరం మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్య,వైద్యం రంగాలను అభివృద్ధి బాటలో నడిపించాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అదే బాటలో తాను పయనిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తెచ్చుకోక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను గమనించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం నుంచి ఐఏఎస్, ఐపీఎస్, మెడిసిన్ సీట్లు సాధిస్తారో వారి ఉన్నత విద్యను తన పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గం నుంచి చాలా మంది ఉన్నతస్థాయిలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. తన రాజకీయ గురువు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచన మేరకు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని మధ్యాహ్నం భోజనం ప్రారంభించానన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవాబ్‌పేటలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థులతో కలిసి బోజనం చేస్తున్న ఎమ్మెల్యే

# ప్రజా సంక్షేమ పాలన అమలు చేస్తాం..!

**మక్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి**
**ప్రజా పాలనకు హాజరైన పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్**

**అమరచింత,జనవరి 3,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హరులైన పేదలకు ప్రజా సంక్షేమ పాలన అమలు చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటీ శ్రీహరి అన్నారు.బుధవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామంతో పాటు అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలోఇచ్చిన 6గ్యారంటీలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రెండు సంక్షేమపథకాలు అమలుచేసి చరిత్రలో నిలిచినపార్టీ కాంగ్రెస్‌పార్టీని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమపథకాలు పొందేందుకు ప్రజలు ప్రభుత్వకార్యాలయం చుట్టూ తిరగకుండా రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజల దగ్గరి కె ప్రజాపాలనలో అధికారులు మీ ముందుకు వస్తున్నారని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.నాగర్ కడుమూర్ గ్రామంలో ప్రజాపాలనలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రజలు దరఖాస్తు ఫారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ,సురేష్ కుమార్,ప్రజాపాలన అధికారి,సింగ్,తహసిల్దార్ షేక్ చాంద్ భాషా,అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ,మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ కాజా,కౌన్సిలర్లు, రాజకుమార్,సింధుజ.వీరితోపాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు లు అరుణ్ కుమార్, ప్రజా పరిపాలన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



నాగల్ కడుమూర్ గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## దోచుకొని దాచుకున్న ప్రజల సొమ్మును రికవరీ చేయిస్తాం..

**పెబ్బేరు,జనవరి 3,ప్రభాతవార్త:** పదేళ్ల పాలనలో అవినీతి,అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి భరతం పట్టడతామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రతిఘటించారు.పెబ్బేరు మండలంలోని ఏటిగడ్డ శాఖాపూర్,రంగపూర్ గ్రామాలలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తు పత్రలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వనపర్తి మంత్రిగా చెలామణి అయిన నాయకుడు పెబ్బేరు మండలంలోని దేవాలయ భూములు,ప్రభుత్వ భూములు కబ్జా చేసుకున్నారని నేటి ఇందిరమ్మ రాజ్యంలో భూ కబ్జాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి నుంచి కచ్చితంగా రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ గ్రామం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడికి కచ్చితంగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు అందిన వంద రోజుల్లో ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయన్నారు.అందుకు సంబంధించి వారికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిక్ కోడ్ ను క్రియేట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.యూనిక్ కోడ్ తో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క లబ్దిదారుడి వివరాలు పొందుపంచబడి ఉంటాయన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతుందని ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి,జెడ్పిటిసి సభ్యురాలు పద్మ,సర్పంచులు రవి కుమార్,గట్టయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,గ్రామ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,వెంకటరమణ,సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య,ప్రత్యేక అధికారి మేఘా రెడ్డి,తాసిల్దార్ లక్ష్మి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,నాయకులు రామచంద్రారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు బాలస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

## పేద ప్రజలందరికి ప్రభుత్వ ఫలాలను అందించడమే నా లక్ష్యం:ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,జనవరి 03 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలందరికి ప్రభుత్వ ఫలాలను అందించడమే తన ముందున్న లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే డా. పర్నికా రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోయిల్ కొండలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శశికళ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు మండల సమావేశంలో లేవనెత్తిన పలు అంశాలపై వివరణ ఇస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కోయిల్‌కొండ మండలాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి. కృష్ణ, సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ జయరాం, మండల తహసిల్దార్ భరత్‌గౌడ్ పాల్గొన్నారు. మండల సర్వసభ్య సమావేశం ముగిసిన అనంతరం మండల కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మండలంలోని తిరుమలపల్లి గ్రామ పంచాయతీలో గల క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతపూర్ గ్రామంలో మణికొండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే పర్నికారెడ్డి ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవిందర్, ఎంపిటిసి రోజా జగన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బండియాదవ్‌కుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు ఎం. రామునాయక్, నాయకులు ఎం. రామస్వామి, బండి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు గౌస్, మనోజ్‌కుమార్, టైలర్ బాలుగౌడ్, విక్రమ్ తేజ్‌గౌడ్, ఎంపిటిసి మహెందర్‌నాయక్, సంగనోనిపల్లి యాదయ్య, నారాయణరెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం..

- - మహబూబ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికతో పని చేశా..
- - నివాళులర్పించిన మాజీ మంత్రి మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త :** సామాజిక మార్పు తీసుకురావడానికి ఎన్నో సవాళ్లు ఎదురించిన సావిత్రీబాయి జీవితం ఆదర్శమని మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సావిత్రీబాయి ఫూలే సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద నిర్వమించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక విద్య కోసం తన జీవితాన్ని దారపోసిన వీరవనిత అని కొనియాడారు. దేశానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత – మిగతా4లో..



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# విద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు జరగాలి..

**వనపర్తి ప్రతినిధి, జనవరి03, ప్రభాతవార్త :** విద్యాశాఖ ద్వారా వచ్చే విద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు జరగాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో జిల్లా మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, గెజిటెడ్ హెడ్మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి, లక్ష్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతం, లైబ్రరీ పుస్తకాల సద్వినియోగం, విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రణాళిలను అమలు చేయడంలో విఫలమౌతున్న పాఠశాలలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ ద్వారా ఏదైతే విద్యా ప్రణాళికలు 5వ తరగతి వరకు విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఎఫ్ఎల్ఎన్ 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఉన్నతి, 10 వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమం అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌లు నిరంతరం తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని ఎక్కడ అలస్వతం జరుగుతుందో గుర్తించి నోటీసులు జారి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు గత మూడు నెలల్లో 50 శాతం కన్నా తక్కువ హాజరు శాతం ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించారు. గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఊరి పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సరాసరి హాజరుశాతం 85 శాతం పైన ఉండాలని, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మండల విద్యా అధికారులు తరుచుగా పాఠశాలకు సందర్శించి పర్యవేక్షించాలని, త్వరలోనే 2, 3 మండలాల ఉపాధ్యాయులతో కలిపి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ ప్లాన్ ఉండాలని దానిని అమలు చేయాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రేరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బదిలీ..

**గద్వాల జిల్లా కలెక్టర్‌గా బిఎం సంతోష్ నియామకం**

**గద్వాల ప్రతినిధి,డిసెంబరు 03 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 మంది ఐఎఎస్‌ల బదిలీలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న వల్లూరు క్రాంతిని సంగా రెడ్డి జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అదనపు కార్యదర్శిగా పని చేస్తున్న 2017 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన బిఎం సంతోష్‌ను ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమించారు.



## సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



ప్రజాపాలనలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**కొత్తకోట, జనవరి3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మండల పరిధిలోని మీరాసిపల్లి, వడ్డేవాట, చర్లపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకే ప్రజా పాలన అనే కార్యక్రమంలో దరఖాస్తు రూపంలో మీ సమస్యలు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గుంప్రాతి వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, ఉమ్మడి జిల్లా సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎమ్మార్వో బాల్ రెడ్డి, ఎంపీడీఓ కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ కృష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ యుగంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ జీవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసీని పరామర్శించిన ఎంపిపి



**భూత్పూర్, జవవరి3, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం ఎల్కిచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ లోకిరేవు శేఖర్‌రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడడం తెలిసి భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి బుధవారం ఎల్కిచర్ల గ్రామంలోని శేఖర్‌రెడ్డి ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న శేఖర్‌రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను శేఖర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితుల్ని అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి గౌస్, మద్దిగట్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్‌రాంరెడ్డితో పాటుపార్టీ నాయకులు చింటు, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు ప్రజా పాలన..

**● వంగూరు మండల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి**



లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

**వంగూరు, జనవరి 03 ప్రభాతవార్త:** ప్రజల చెంతకు పాలన తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని వంగూరు మండల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి అన్నారు. వంగూరు మండలం పోల్కంపల్లి, చౌదర్‌పల్లి, నిజాంబాద్, తిప్పారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొని 6గ్యారెంటీ పథకాల ధరఖాస్తులను లబ్దిదారుల నుంచి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులతో కలిసి జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం 6 గ్యారెంటీల పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందిగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో ఎలాంటి పైరవీలు ఉండవని, ధరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు, నాయకులు క్యామ మల్లయ్య, కృష్ణారెడ్డి, వేమారెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు క్రీడల్లో రాణించాలి

**-జిల్లా డీఆర్‌డీఎ ప్రాజెక్టు అధికారి నర్సింగ్‌రావు**



దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03 ప్రభాతవార్త:** దివ్యాంగులు కూడా క్రీడల్లో రాణించాలని నాగర్‌కర్నూల్ జిల్లా డీఆర్‌డీఎ ప్రాజెక్టు అధికారి నర్సింగ్‌రావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఆర్‌డీఎ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు మరియు స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల అధికారిణి వెంకటలక్ష్మిలు మాట్లాడారు. దివ్యాంగులు కూడా మండల, జిల్లా, జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని విజయకేతనం ఎగురవేసి కీర్తి ప్రతిష్టలు చాటాలని తెలిపారు. దివ్యాంగుల క్రీడా పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చి వివిధ రకాల ఆట పోటీల్లో పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ పురుషులు, స్త్రీలు క్రీడాకారులు పరుగు పందెం, జావెలిన్‌త్రో, షార్ట్ పుట్, విల్ చైర్ రన్నింగ్ పందెం, చదరంగం, క్యారంబోర్డు తదితర క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చూపించారు. కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా మానిటర్ కమిటీ సభ్యులు కందనూల్ నిరంజన్, రాజశేఖర్, దివ్యాంగుల సంఘం పట్టణ అధ్యక్షులు భీంసాగర్, కొల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నారయణమ్మ, దివ్యాంగులు నిర్మల, లక్ష్మీ, శిరీష, బాలపీరు, డీఆర్డీఓ, డీడబ్ల్యూఓ, సీడబ్ల్యూసీ, సీడీపీఓ, డీసీపీయూ, హ్యూమన్ హబ్, చైల్డ్ హెల్ప్‌లైన్, పీఈటీలు తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

**కొత్తకోట, జనవరి 3, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రాల్లో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం ప్రజల నుండి దరఖాస్తులను కాంగ్రెస్ నాయకులు పురిస్తూ సహకరిస్తున్నారు. అనంతరం 4 వ వార్డు పరిధిలో 260 దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అమలు అవుతాయని అన్నారు. ఈ నెల 6 వరకు అధికారులు దరఖాస్తులను తీసుకుంటారని అందరూ ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ పిజే.బాబు, రాష్ట్ర ఎస్సీ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, గొల్ల బాబన్న, మేస్త్రి శ్రీను, పి.కృష్ణారెడ్డి, వి.శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, ఎమ్‌డి.లతీఫ్, వనపర్తి కృష్ణారెడ్డి, సాయిలు యాదవ్, సిమెంట్ సాయిల్ యాదవ్, రాములు యాదవ్ పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం















**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 03, ప్రభాతవార్త:** స్త్రీ విద్య విప్లవకారిణి, నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని పట్టణ కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆదేశానుసారం సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేల సంవత్సరాల స్త్రీల బానిసత్వానికి విముక్తి మార్గదర్శిణి విద్యా, విజ్ఞానం స్వేచ్ఛ స్వాతంత్ర్యలను స్త్రీ జాతికి ప్రసాదించి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేశారని వారు అన్నారు. సంఘసంస్కర్తభారతదేశపు మొదటి మహిళాఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు తీగల సునెంద్ర, ఎండి.నిజాం, జక్కరాజ్‌కుమార్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు తైలీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

**వంగూరు, జనవరి 03 ప్రభాతవార్త:** అణగారిన ప్రజలకు అక్షరాలను నేర్పించి భావి భారత నిర్మాణంలో ప్రముఖులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సావిత్రిభాయి పూలే అనాడు ఇంటింటికి తిరిగి ఓనమాలు నేర్పారని వంగూరు మండల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి గుర్తు చేశారు. భారతదేశ మొట్ట మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల వారు సావిత్రిబాయి పూలేపై దాడులు చేసి అణగారిన పేద ప్రజలకు ఓనమాలు నేర్పించకూడదని నానా హింసలకు గురి చేసినా ... నా జాతి బిడ్డలకు ఓనమాలు నేర్పించి వెలుగులోకి తీసుకు రావాలనే సంకల్పంతో ఎన్ని కష్టాలు అయినా భరిస్తాను కానీ ఓనమాలు నేర్పడం నిలిపివేయనని అగ్రవర్ణాల వారిని ఎదురించి ఓనమాలు నేర్పించి మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిభాయి పూలే పేరు గాంచారని ఆయన పేర్కొన్నారు. అనాడు సావిత్రిభాయి పూలే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఓనమాలు నేర్పించకపోతే నేటికి కూడా బానిస బ్రతుకులే ఉండేవని ఆయన అన్నారు. సావిత్రిభాయి పూలే ఆశయాలను మహనీయుల సంకల్పంతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ముందుకు సాగి బీసీ రాజ్యాధికారణ కోసం పోరాటం చేయాల్సి న అవసరం ఎంతైన ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు, నాయకులు క్యామ మల్లయ్య, కృష్ణారెడ్డి, వేమారెడ్డి, మండల నాయకులు ఉన్నారు.

**కెటిదొడ్డి, జనవరి 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో యుపి స్కూల్‌లో బుధవారం సావిత్రిభాయి పూలె జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెట్ రాఘవేంద్ర సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పాటలు, ఉపన్యాసపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు వెంకటేష్, అంజలి, భారతి, నవిత, మంజుల, స్వర్ణలత, పావని, వసంత, శ్రీదేవి, ప్రత్యూష, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెబ్బేరు, జనవరి 3, ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కొత్త సూగూర్ గ్రామంలోని మండగేరి వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి తొలి ఉపాధ్యాయురాలు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె అనేక కార్యక్రమాలు చేపట్టిందని కొనియాడారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు స్వసక్తిగా ఎదగాలని, అన్ని రంగాలలో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్ల దయానందు, పాఠశాల ఉపాధ్యాయురాలు సుమతి, శ్వేత, మహేష్, సీఆర్పీ రాజశేఖర్, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆయా రేవతి స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట, జనవరి3, ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ కేంద్రంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ 11వ ఇంఛార్జి జే.ఎం.మిషేక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 11 వార్డ్ నాయకులు జే.రవిబాబు, ఎన్.విలియం, జె.ఆర్.కుమార్, నారమన్ నవీన్, జే.రత్నం, పాస్టర్ జగదీష్ సింగ్, జే.భాస్కర్, జే.కర్ణ కుమార్, జే.శేషు, జే.భారత్, జే.సంతోష్, జే.వినోద్, నారమన్ సందీప్, నారమన్ భాను, నారమన్ ప్రసన్న, నారమన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత, జనవరి3, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో బుధవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా పాఠశాలలు ఏర్పాటు చేసి మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే నిలిచారని వారన్నారు. సమాజంలో కులతత్వం పురుషాధిక్యత ధోరణలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే నిరంతరం పోరాటం చేసిన మహిళ అని వారు ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద బాలరాజ్, శ్యాం సుందర్, బొగ్గురఘు, రవి, గోపి, నాగరాజ్, జాన్, నరసింహ పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**వనపర్తి టౌన్, జనవరి3, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి బి.అరవింద్ స్వామి అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర కార్యదర్శి బి.అరవింద్ స్వామి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు మరియు నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం అయినది. రాష్ట్ర కార్యదర్శి బి.అరవింద్ స్వామి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్టమొదటి ఆధునిక స్త్రీ వాధులలో ఒకరుగా కీర్తించబడ్డారు. ఆమె మహిళల హక్కుల కోసమేమాత్రమే కాకుండా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే కారణాన్ని కూడ సమర్థించింది. సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహాత్మ శ్రీజ్యోతిబాయి పూలే భార్త, మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తలో కలిసి 1848, జనవరి 1న పూణేలో మొట్టమొదటిసారిగా పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి, వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్య, మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల సైతం ఘనంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారు. సమాజంలోని కుల తత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసుకాని ఆమె ఆధునిక భారతదేశంలో జ్యోతిరావు పూలే భార్యగా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ముకుందనాయుడు మరియు బిసి సంక్షేమ సంఘం నియెజకవర్గ ఇంచార్జి కె.బాలు మరియు బిసి సంఘం నాయకులు వెంకటేష్, సురేష్ యాదవ్, ముదిరాజ్ మద్దేశ్, హేమవర్ధన్, శరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**లింగాల, జనవరి 3 ప్రభాతవార్త:** సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె చేసిన సేవలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ కూడలిలో సావిత్రిభాయి పూలె 193వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు భీముడు, సుధాకర్, గ్రామనాయకులు బాలరాజు, మహిళలు శాంతమ్మ, జ్యోతి, చంద్రకళ, గ్రామ విఓలు సైదమ్మ, రేణుక, గ్రామ యువకులు కృష్ణయ్య, రాముడు, చిన్న, ఉపేందర్, మహేష్, రవి, శివ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

**● పియూ విసి లక్ష్మికాంత్ రాథోడ్**




సమావేశంలో మాట్లాడుతున్న విసి లక్ష్మికాంత్ రాథోడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3 ప్రభాతవార్త:** అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ లక్ష్మికాంత్ రాథోడ్ పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీలో క్రీడామైదానంలో పిజి మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాం కార్యక్రమానికి విసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పియును ఎంచుకున్న విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు ఎవరు కూడా భయపడకుండా ఉండాలని, క్యాంపస్‌లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, లైబ్రరీలో పోటీ పరీక్షల బుక్స్ అందుబాటులో ఉన్నాయని, అకాడమితో పాటు పోటీ పరీక్షలలో రాణించాలని అన్నారు. ప్రముఖ సైకాలజిస్టు వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలోను కాకుండా ఏదో ఒక వ్యాపకంలో ఉండాలని, ఫోన్స్‌కు దూరంగా ఉండాలని, తీవ్ర ఒత్తిడి ఉంటే కౌన్సిలింగ్ తీసుకోవాలని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని అన్నారు. సీనియర్ న్యాయవాది సంధ్యారాణి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌ను ర్యాగింగ్ చెయ్యకూడదని, మనోభావాలు దెబ్బతినేట్లు ప్రవర్తిస్తే చట్టపరమై చర్యలు తీసుకుంటామని అన్నారు. రిజిస్ట్రార్ గిరిజ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు ఇంటిపై బెగ ఉంటుందని, అలాంటి విద్యార్థుల పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ డిపార్టుమెంట్‌ల డీన్స్ ప్రొ॥రాజేష్, ప్రొ॥ దీప్లనాయక్, ప్రొ॥చెన్నప్ప పరీక్షలనియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, ఆడిట్‌సెల్ డైరెక్టర్ డా. మధుసూదన్‌రెడ్డి, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ ప్రొ॥పిండి పవన్‌కుమార్, అడ్వకేట్ రాజ్‌కుమార్‌యాదవ్, ప్రిన్సిపాల్‌డా. చంద్రకిరణ్, డా. సుజాత, డా.బషీర్ అహ్మద్, అధ్యాపకులు డా. అర్జున్‌కుమార్, డా. భూమయ్య, డా.పర్వతాలు, గాలెన్న, యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు, పిజి సెంటర్ల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షితల వితరణ

**భూత్పూర్, జనవరి3, ప్రభాతవార్త:** అయోధ్య రాముని అక్షితలను మోసుకుని బుధవారం పలు పార్టీల నాయకులు, భక్తకమిటీ సభ్యులు భూత్పూర్ మున్సిపాలిటీలోని నాల్గోవార్డు ఎస్సీకాలని ఇందిరానగర్‌లో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డితో పాటు పార్టీనాయకుడు లిక్కిహరినాథ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సత్తూర్‌అశోక్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం యాదయ్యలతో పాటు భక్త కమిటీ సభ్యులు సత్తూర్ కృష్ణయ్యగౌడ్, చీపుర్ల సాయిలు, శ్యాంసుంద రాచారి, జి ప్రవీణ్‌కుమార్, మేతరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ పౌరసంబంధాల అధికారి పోస్టుకు దరఖాస్తులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి03, ప్రభాతవార్త:** జిల్లా పౌర సంబంధాల కార్యాలయం జిల్లాలో అవుట్ సోర్సింగ్ కింద ఖాళిగా ఉన్న సహాయ పౌర సంబంధాల అధికారి పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 31.03.2024 గడువుతో కూడిన పోస్టుకు ఏదైనా డిగ్రి పూర్తి చేసి జర్నలిజంలో బ్యాచిలర్స్ డిగ్రి లేదా ఏదైనా యూనివర్సిటి నుండి జర్నలిజంలో డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 8 వ తేది సాయంత్రం 5 గంటల లోపు పేరు, విద్యార్హతలు, చిరునామా తదితర వివరాలతో విద్యార్హత జిరాక్స్ కాపీలను జతపరిచి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 29లో ఇవ్వాలని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## భారత న్యాయ చట్టాలపై శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 3 ప్రభాతవార్త:** భారత న్యాయ చట్టాలపై శిక్షణకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా పారా లీగల్ వాలంటీర్లకు రెండు రోజుల పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 06న డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారికి పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫాంను సమర్పించాలని పేర్కొన్నారు. అత్యున్నత భారత న్యాయ వ్యవస్థలోని పలు న్యాయ చట్టాలపై న్యాయమూర్తులు అవగాహన కల్పిస్తారన్నారు. మరింత సమాచారం కోసం 9948608533 నెంబరును సంప్రదించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కేవలం మీడియా జర్నలిస్టులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీరామచంద్రుడిని అగౌరవపరచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఖిల్లాఘణపురం, జనవరి3, ప్రభాతవార్త:** శ్రీరామచంద్రుడిని అగౌరపరచిన వాడిపై కఠిన చర్యతు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఏబీవీపీ, పలువురు హిందూ సంఘాల నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీహరికి జడ్పిటిసి సామ్యా నాయక్ తో పాటు అయ్యప్ప మాల ధారులు, ఆంజనేయ స్వామి మాలదారులు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ ప్రాంతానికి చెందిన ముస్తఫా అనే వ్యక్తి శ్రీరామచంద్రుడి ఫోటోలను పాదరక్షలు, వెస్టన్ కుండీల పై ముద్రించి సోషల్ మీడియాలో పెట్టడంపై హిందూ సంఘాల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయోధ్యలో శ్రీరామచంద్రుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమము పల్లె పల్లెకు శ్రీరామచంద్రుడి అక్షింతలు తీసుకువెళ్లి భజన కార్యక్రమాలతోభక్తి పారవశాలతో విగ్రహాల ప్రతిష్టాపనకు సిద్ధమైన ఇలాంటి సమయంలో కొందరు దేశద్రోహులు శ్రీ రాముడిని ఆగౌరోపించే విధంగా ప్రకటనలు చేయడం మంచిది కాదని ముస్తఫా పై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని హిందూ సోదరులు విప్పటూరి విక్రమ్ గోనెల శ్రీనుగురన్ శ్రీను అశోక్‌గౌడ్‌పలు హిందూ సంఘాలు నాయకులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలి




మాట్లాడుతున్న ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

**ఉప్పునుంతల, జనవరి 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌జీ, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావులు సూచించారు. బుధవారం మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో జరిగిన అభయాస్తం గ్రామసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిబంధన మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేస్తామని వారు అన్నారు. అదేవిధంగా మామిళ్లపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయాస్తం గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభలో ప్రజల నుంచి దరఖాస్తుల వెల్లువలా వచ్చాయని మండల ప్రత్యేక అధికారి అన్నారు. గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి అంశాన్ని చూసి పూర్తిచేసి అధికారులకు సమర్పించాలని కోరారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులు తిరిగి ఇచ్చే రశీదును భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గ్రామ సభలకు వారితో పాటు గ్రామ సర్పంచ్‌లు కల్పన, స్వర్ణలత, విద్యుత్ ఏఈ అమర్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు, టేబుల్‌ఇంఛార్జిలు, రెవెన్యూ, వైద్య శాఖ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నూతన పట్టణ కమిటీ ఏర్పాటు

**వనపర్తి టౌన్, జనవరి 3, ప్రభాతవార్త:** బిజెపి పార్టీ పట్టణ నూతన పట్టణ కమిటీలు సభ్యులను ఏర్పాటు చేయడం, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు రాయన్న సాగర్ పార్లమెంట్ అసెంబ్లీ కోకన్వీనర్ ప్రవీణ్ పెద్దమారు రాము పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము వ్యాఖ్యలు ఈ కమిటీలు వేసిన మొత్తం ఉద్దేశం భారత ప్రధాని చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్త ప్రస్తుతం విశ్వకర్మ పథకం అమలులో ఉంది. ఇలాంటి పథకాలు పూర్తిగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లి వచ్చే ఎంపీ ఎలక్షన్లో గెలుపు వైపు దిశగా పయనించడం కొరకే ఈ కమిటీలు వేసిన ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి వార్డులో చేతివృత్తుల వారికి 18 కులాల వారికి పీఎం విశ్వకర్మ లోన్ అప్లికేషన్స్ పెట్టవలసిందిగా సూచన చేయడం జరిగింది. పట్టణ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్ పికిలి వెంకటేష్ పెద్దమారు రాము అశ్విని గోవిందు నామాల రాఘవేంద్ర సాగర్ శివ గౌడ్ పట్టణ కార్యదర్శులు కడమంచి శివ గాడిదల శంకర్ డి గోవిందు లను ఏర్పాటు చేయడం జరిగింది.



# అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

- కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజాపాలన
- గత ప్రభుత్వం పార్టీ కండువా కప్పుకున్న వారికే పథకాలు అందించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**చిన్నచింతకుంట,జనవరి 3 ప్రభాతవార్త:** రాజకీయాలకతీతంగా అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య సమా వేశ హాలులో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపి ణీ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పజెప్పాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర ప్రజల బాగుకై పని చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాల న అంటేనే ప్రజా పాలనని ప్రజల వద్దకే పాలనను తీసు కొస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీ పథకాలను తుచ తప్పకుండా అమలు చేస్తామని ఇప్పటికే రెండు పథకాలు అమలు చేశామని మిగతా వాటి అమలుకై అభయహస్తం గ్రామసభల ద్వా రా దరఖాస్తులను తీసుకుంటున్నామన్నారు. అభయ హస్తంలో దరఖాస్తు చేసుకున్న వాటిలో అర్హులను గుర్తిం చి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పార్టీ కండువా కప్పుకున్న వారికి సంక్షేమ పథకాలు అందిం చారని, రేవంత్ ప్రభుత్వం పార్టీలను పక్కనపెట్టి అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల సహకరిస్తామని జడ్పీ చైర్‌పర్సన్ తెలిపారు. ఈ మండలం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన జిఎంఆర్‌కి అన్నివిధాలా సహకరిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యేతో కలిసి పని చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం 114 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను అందజే శారు. అంతకు ముందు ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటసారిగా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్‌కు అధికారులు, ప్రజా ప్రతి నిధులు శాలువా పూలమాలలతో సత్కరించారు. కార్యక్ర మంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుమతి రమేష్, విండో ఛైర్మన్ సురెందర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మహమూద్, ఎంపిటిసి ఉషారాణి ప్రేమ్‌కుమార్, తహసి ల్దార్ కృష్ణయ్య ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు నాయకులు నరెందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఎస్. వెంకటేష్, ప్రతాప్, సురెందర్, జంగం రవి, గుండన్న, షకీల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకై ఎమ్మెల్యేకు వినతి

**చిన్నచింతకుంట,జనవరి3 ప్రభాతవార్త:** మరికల్ మండలం చిత్తనూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ రద్దు చేయించాలని ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటి సభ్యు లు బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇథనాల్ కంపెనీ వల్ల కలిగే సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి కంపెనీ రద్దుకై తనవంతు కృషి చేస్తారని కంపెనీ వ్యతిరేక పోరాట కమిటి సభ్యులకు ఎమ్మెల్యే తెలి పారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిఎఫ్‌టియుజిల్లా కార్యదర్శి పి.యాదగిరి,నాగరాజు, రాములు పాల్గొన్నారు.

**సబ్సిడి గొర్రెల పంపిణీ ఎమ్మెల్యేకు వినతి:** గత ప్రభుత్వంలో కురుమ యాదవులు సబ్సిడి గొర్రెలకై డిడిలు కట్టిన ఇప్పటివరకు గొర్రెలు పంపిణీ చేయలేదని వెంటనే కురుమ, యాదవులకు గొర్రెల పంపిణీ చేయించేలా చూడాలని మాదాసి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జి. మధుసూద న్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సబ్సిడి గొర్రెల పంపిణీపై సంబంధిత పశుసంవర్ధకశాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందని త్వరలో గొర్రెల పంపిణీ చేయించాలా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వినతి పత్రం అంద జేసిన వారిలో మాదాసి కురుమ సంఘం నాయకులు మంగ శ్రీనివాస్, శ్రవణ్,మొగిలి శేఖర్, బెజిని శ్రీనివాస్,డోలు రాజు,కురువ పాల్గొన్నారు.

## వయస్సు లేనివారికి వాహనాలు ఇవ్వరాదు

**లింగాల,జనవరి 03 ప్రభాతవార్త:** సరైన వయస్సు లేకుండా వాహనాలు నడిపినచో శిక్ష తప్పదని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫుల్ నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటిం చాలన్నారు. వాహనాలపై పెండింగ్ చలాన్‌లపై డిస్కౌంట్ ఉంది. వాహన దారులు పెండింగ్‌లో చలాన్‌లు క్లియర్ చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు, ఎవరైనా సరే వయస్సులేని వారికి వాహనాలు ఇస్తే పిల్లలతో పాటు వాహనాలు ఇచ్చినవారిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి భారీగా ప్రజాపాలన దరఖాస్తులు

**ఇటిక్యాల,జనవరి 03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను ఇచ్చేందుకు అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుండి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను గ్రామాలలోనే అధికారులు స్వీకరి స్తున్నారు. మహాలక్ష్మి రూ. 2500కు, గ్యాస్ సబ్సిడి రూ.500కు, ఇందిరమ్మఇల్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు కోసం పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి అధికారులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. బుధవారం 5వ రోజు జరిగిన ప్రజాపాలన దరఖాస్తులు మండలంలో పెద్దదిన్నెలో 495, ఉదండాపర్‌లో 632, పుటాన్‌దొడ్డిలో 518, శాస నూల్‌లో 467 చొప్పున ఆరు గ్యారంటీ పథకాలు అలాగే ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉదండాపురం గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని హార్డ్ డిస్క్ ప్రాజెక్టు ఈఈ విజయ్‌కుమార్ పరిశీలించారు. ప్రజాపాలన ప్రత్యేక అధికా రులుగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవ, ఇంచార్జి తహసిల్దార్ నందిని, ఎంపిఓ భాస్కర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఉట్కూర్,జనవరి03 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది వివరాలు, హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## బోరును వేయించిన ఎమ్మెల్యే



**నారాయణపేట ప్రతినిధి,జనవరి 03 ప్రభాతవార్త :** మల్లేపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించడానికి వెళ్లిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలి సిన గ్రామస్తులు మా పిల్లలకు మంచి నీళ్ల కొరకు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మల్లేపల్లి గ్రామస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ స్టేజీ దగ్గర బోరు బండిని పిలిపించ బోరు వేయించి గ్రామ స్తులు అలాగే చదువుకోవడానికి వెళ్లే వారి పిల్లల కళ్లల్లో ఆనందాన్ని చూశా రు. బోరు వేసినందుకు గ్రామస్తులు ఆనం దంలో మునిగి తేలారు. ఈ విషయమై మల్లేపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ, ఉపసర్పంచ్ బాలస్వామి, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కథలప్ప, ధర్మరాజు, మల్లికార్జున్, అంజప్ప, భీమప్ప తదితరులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్**



వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్

**పెబ్బేరు,జనవరి 3,ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ ఆదేశించారు. బుధ వారం పట్టణంలోని 5,7వ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్య క్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు తాగు నీరు,కుర్చీలు తదితర ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశిం చారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు.అభయ హస్తం గ్యారంటీల ప్రింటెడ్ ప్రోఫార్మా లేకుంటే జిరాక్స్ ఫారాలను సైతం స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.అన్లైన్ లో సైతం ఫారాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని ప్రింట్ తీసుకో వచ్చు అన్నారు.సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చిన మొత్తం దరఖాస్తు వివరాలు స్ప్రెడ్ షీట్ లో నింపి పంపాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అదిశేషు,సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి ముసుగులో అందినకాడికి దోచేశారు!

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి3, ప్రభాతవార్త:** గత పదేళ్ల పాలనలో అభివృద్ధి అనేది జరుగలేదని కేవలం నాయకులు ఆస్థులు పెంచుకోవడానికి అభివృద్ధి మంత్రం జపించారే తప్ప ఎక్కడ అభివృద్ధిపై దృష్టి సారించలేదని ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం గోపాల్‌పేట మండలం పొలికే పహాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంట లకు సంబంధించి గత నెల 29వ తేది నుండి ఈ నెల 6వ తేది వరకు సమస్యల పరిష్కారానికిగ్రామగ్రామాన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ చేస్తుందని గ్రామస్థులు వారికి కావాల్సిన ప్రభుత్వ పథకాల లబ్ది కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసే అనవంసపు మాటలను పట్టించుకోకుండా లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించిన 100 రోజుల్లో సమస్యకు పరిష్కారానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తుందని ఎమ్మెల్యే భరోసాను ఇచ్చారు. గత పాలనలో గ్రామాలు అన్ని విధాల అభి వృద్ధి చెంది ఉంటే గ్రామ గ్రామాన వేలాది దరఖాస్తులు ఎందుకు చేసు కుంటున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకుఆరు గ్యారెంటీల పథకం లబ్ది చేకూరుతుందని ఎవరు ఎలాంటి అపోహాలకు గురి కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, జడ్పీటిసి భార్గవి, సింగల్ విండో డైరెక్టర్ రఘు, మాజి ఎంపీపీ ప్రభావ తమ్మ, మాజి సర్పంచ్ సత్యశీలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి
- జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించిన ఎమ్మెల్యే
- బాలానగర్‌కు డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తానని హామీ



మధ్యాహ్న భోజనం ప్రారంభించి వడ్డిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**బాలానగర్,జనవరి 03 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గా ల విద్యార్థుల కుటుంబ పరిస్థితులు,ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యాహ్న భోజనం తెచ్చుకోలేక, కళాశాలకు సక్రమంగా హాజరు కావడంలేదు. ఈ విషయాన్ని గుర్తించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి నియోజక వర్గంలోని ఐదు కాలేజీల్లో చదువుతున్న సుమారు 1300 మంది విద్యా ర్థుల ఆకలి తీర్చడం కొరకు బుధవారం బాలనగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో ప్రైవేట్ పాఠశాలలు కమర్షియల్‌గా మారా యని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని ఎంతో మంది పేద విద్యార్థులు బాగుపడ్డారని తెలిపారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులు బాగా చదువుకొని ఐఎఎస్, ఐపిఎస్,డాక్టర్, ఇంజనీర్ లాంటి స్థాయిల్లో మిమ్మల్ని చూడాలనే కోరిక ఉందని ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడారు.అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా మంచిగా చదువుకొని సమాజంలో రాణించాలని ఆకాంక్షించారు. అనం తరం కళా శాల అధ్యాపక బృందం, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు మినరల్ వాటర్ నిమి త్తం 50 వేల రూపాయల తక్షణ సాయం అందజేశారు. బాలా నగర్ మం డల కేంద్రంలో డిగ్రీ కళాశాలను కూడా మంజూరు చేయి స్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎమ్మెల్యే జనుం పల్లి అనిరుధ్‌రెడ్డినిశాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిరమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మామిడిగుట్ట శంకర్‌నాయక్, సాధువెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి (కెఎస్‌ఆర్)నాయకులు తిరుపతి,నందమూని దత్తాత్రేయ, హరిసింగ్ నాయ క్, తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్‌రామ్‌నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేశ్వ ర్‌రెడ్డి,భుజ్యానాయక్, భాస్కర్‌గౌడ్, చిన్నరేవల్లి రాఘవేందర్‌గౌడ్, శ్రీనాథ్‌నాయక్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తాలూకా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ రామన్‌గౌడ్



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఉద్యమకారుల ఫోరం నాయకులు

**కొల్లాపూర్,జనవరి3 ప్రభాతవార్త:** తెలంగాణ పోరాటంలో అమరులైన కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కొల్లాపూర్ తాలూకా నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ దేశగౌని రామ న్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం తెలంగాణ పోరాట యోధులను గుర్తించాలని వారి సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయించి రూ. 5 వేల పెన్షన్, ఇంటి నిర్మాణం కోసం 250 చదరపు గజాల స్థలం ఇవ్వాలని, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించా లని, భూమిలేని వారికి 3 ఎకరాల భూమిని సైతం పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమకారుల త్యాగా లు మరువలేనివి అని వారికి ఎల్లవేళలా ప్రభుత్వాలు అండగా నిలవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఉద్యమ కారులకు 250 గజాల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల ఉద్యమకారులకు మండల కేంద్రాలలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలం తహసిల్దార్ ఇక్బాల్‌కు మెమొరాండం సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు గడ్డం శేఖర్ యాదవ్, పాలమూరు యూనివర్సిటీ జెఎసి నాయకులు సింగరిగల్ల బ్రహ్మం, చిన్నంబావి జెఎసి కన్వీనర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, నాయకులు సుధాకర్‌నాయుడు, గోపి నాయుడు,ప్రహ్లాద్‌గౌడ్, పోతుగంటికృష్ణయ్య,రాజారెడ్డి, ఎర్ర వెంకటయ్య, లక్ష్మోజి, యుగంధర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## అసమానతలపై అలుపెరగని పోరాటం

**-సావిత్రీబాయి పూలే జయంతిలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త :** సమాజంలో అస మానతలపై అలుపెరగని పోరాటం చేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే అని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్ ఎదుట సావిత్రీ బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలికా విద్య కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. కులవ్యవస్థ, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా జ్యోతిరావు పూలే దంపతులు కృషి చేశారని గుర్తు చేశారు. ఆధునిక భారత మొదటి ఉపాధ్యాయురాలిగా, పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్ర మంలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మిశివకుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, నందకిశోర్‌గౌడ్, శశికిరన్, బుక్క మహేశ్,నాయకులు టైగర్ నర్సింహులు, శ్రీశైలంయాదవ్,నాగిరెడ్డి,పిట్టల మురళి, జీనురాల సత్యం పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్లు కోసం కొత్తగా మరియు రెన్యువల్ క్యాంపులు

**వనపర్తి టౌన్,జనవరి 3,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో సదరం సర్టిఫి కెట్లు (కొత్తగా మరియు రెన్యువల్ ) పొందని అర్హులు గల దివ్యాం గులందరికీ తెలియచేయునది ఏమనగా జనవరి 2024 ఒక నెల కు మాత్రమే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు వారం సదరం క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది.కావున సదరం సర్టిఫికేట్ పొందని (కొత్త/ రెన్యువల్)వారు మీ దగ్గరలోని మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసు కొని మీకు సూచించిన తేదీలలో వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రి యందు సంబంధిత డాక్టర్లు చేత వికలత్వ నిర్ధారణ పరిక్షలు చేయిం చుకొని అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లను పొందవచ్చును.ఇట్టి సదరం వికలత్వ నిర్ధారణ పరిక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్,మీ సేవ రసీదు.పాత సదరం సర్టిఫికెట్స్ పాస్ పోర్ట్ సైజు ఫోటో ఎక్స్‌రే,మెడికల్ రిపోర్ట్స్ తీసుకొని రాగలరు,మాస్కులుతప్పకుండా ధరించి సదరం క్యాం పుకు రావాలసిందిగా జిల్లా మెడికల్ బోర్డు సూపర్ డెంట్, తెలియ చేయడం అయినది.గమనిక 03.01.2024 బుధవారం సాయంత్రము 04.00గం.లనుండి మీసేవలోస్లాట్‌బుకింగ్‌అందుబాటులోకి రానున్నవి.

## ఘనంగా వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**వనపర్తి టౌన్,జనవరి 3,ప్రభాతవార్త:** మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో గురుస్వాముల ఆశీసు లతో ఘనంగా నిర్వహించడం జరిగింది.జాతీయ సంప్రదాయ పద్ధతిలో జ్యోతులు వెలిగించి గురుస్వాముల దీవెనెల మధ్య వేడుకలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా గురు స్వాములు ముత్తు గురుస్వామి, లక్ష్మి నారాయణ,నందిమల్ల.అశోక్,రఘుమారెడ్డి,వెంకన్న,బీచుపల్లి యాదవ్, అనిల్ మాట్లాడుతూ శ్రీధర్ స్వామి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉంటూ ఉన్నత పదవులు పొందాలని దీవించారు. అనంతరం శ్రీధర్‌స్వామి స్వాములందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కొత్తకోట,జనవరి 3,ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి చెందిన పూసల వ్యాపారం చేసే నిరుపేద కుటుంబానికి చెందిన మోగులాలి గత రెండు రోజుల కింద నాగర్ కర్నూల్ సమీపంలోని చెరువులో పడి మరణిం చడం జరిగింది.దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాను సారంగా బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి కుటుంబా నికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ బాబు,వేముల శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్, కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,కృష్ణారెడ్డి,గొల్లబాబు,సంద వెంకటేష్,గుండు రాములు,సిమెంట్ సాయిలు,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమం



ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**మక్తల్ రూరల్,జనవరి03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మక్తల్ మండలం ఖానాపూర్, లింగంపల్లి గ్రామాలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలిం చారు. ప్రతి దరఖాస్తు ఫారం పరిశీలించి తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో చేనేత సందడి

**వనపర్తి ప్రతినిధి, జనవరి03, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయడంతో చేనేత వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులో ఉండ డంతో ప్రజలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వ హకులు వరప్రసాద్ మాట్లాడుతూ చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రతి సంవ త్సరం నిర్వహించడం జరుగుతుందని, చేనేత కార్మికులు నేసిన వస్తువు లను ప్రజలకు అందుబాటులోకి పెట్టడం వల్ల చేనేత రంగానికి సైతం ఉపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు.







